



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబాబాద్
ఆదివారం 26-4-2026 పేజీలు : 8


## కాబోయే భార్యను కాటికి పంపిన వరుడు

**అనుమానంతో హత్య**

**మరిపెడ,ఏప్రిల్25(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో అనుమానం పెంచుకున్న ఓ యువకుడు తనకు కాబోయే భార్యను హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.ఈ ఘటనకు సంబంధించిన వివరాలను మరిపెడ సీఐ ఎల్. పవన్ కుమార్ శనివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు.పోలీసుల వివరాల ప్రకారం... మరిపెడ మండలం కొత్త తండాకు చెందిన అజ్మీర అరవింద్‌కు, ఇటుకలగడ్డ తండాకు చెందిన భూక్య సంగీత (20)తో వివాహం నిశ్చయమైంది.ఈ నెల 29న వీరి వివాహం జరగాల్సి ఉంది.అయితే ఇటీవల సంగీత ఇతరులతో చనువుగా మాట్లాడుతుందని

**మిగతా 4లో...**



## కాళేశ్వరం బృహత్తర ఎత్తిపోతల పథకం

- కాళేశ్వరం తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు
- -కాంగ్రెస్ పార్టీ 420 హామీలు
- చరిత్రలో మాజీ సీఎం కేసీఆర్ పేరు
- - బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్

**మిగతా 2లో...**

# దళారీ వ్యవస్థ లేకుండా తూకాలలో మోసాలు ఉండవు

- -కురవి లో రెండు ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం
- -సమ్మక్క సారక్క ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సెంటర్
- -దళారీ వ్యవస్థ లేకుండా తూకాలలో మోసాలు ఉండవు
- -కొనుగోలు కేంద్రాలలో నీడ,వాటర్,ఓఆర్ఎస్ ప్యాకెట్స్ టాయిలెట్స్,తదితర సౌకర్యాలు ఏర్పాట్లు
- -వర్షాలు గాని ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు తగు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలి
- -కురవి మండల అధ్యక్షులు వీరభద్రం గౌడ్-మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సుధాకర్ నాయక్
- -ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి



**కురవి,ఏప్రిల్ 25,(ప్రజాజ్యోతి):** మోదుగులగూడెం,కొరవి కేంద్రాలలో సొసైటీ బ్యాంకు ఆధ్వర్యంలో వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను సెంటర్,మహిళా మండల సమైక్య ఆధ్వర్యంలో సమ్మక్క-సారక్క రెండు వరి ధాన్యపు కొనుగోలు కేంద్రలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం గౌడ్,ఏఎంసీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్,ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి ప్రారంభించిన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ రైతులకు సన్నాళ్లకు బోనస్,ధరణి స్థానంలో భూభారతి మొక్కజొన్నలను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడానికి సెంటర్స్‌ను ప్రారంభించే...

**మిగతా 4లో...**

## అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం,పటిక పట్టివేత

- - 40 బస్తాల నల్లబెల్లం, 2 బస్తాల పటిక, 10 లీటర్ల గుడుంబా పట్టివేత
- - నలుగురి వ్యక్తుల పై కేసు నమోదు, లిముగ్గురు వ్యక్తులు అరెస్ట్
- - ఒక్కరు పరారీ - ఎస్సై చిర్ర రమేష్ బాబు



**నెల్లికుదురు, ఏప్రిల్ 25,(ప్రజాజ్యోతి):** అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం, పటికను నాటు సారాయిని పట్టుకున్న సంఘటన నెల్లికుదురు మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై చిర్ర రమేష్ బాబు తెల్పిన వివరాల ప్రకారం, అశోక్ లే లాండ్ ట్రాలీ, పాసెంజర్ ఆటోలో 2 లక్షల, 14 వేల రూపాయల విలువ గల 20 క్వింటాళ్ల నల్లబెల్లం, 100 కేజీల పటిక,

**మిగతా 3లో...**

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మళ్ళీ ఆరోజులు గుర్తుకొచ్చాయి- 1983-1984 ఎస్ఎస్ బ్యాచ్**

**కురవి,ఏప్రిల్ 25,(ప్రజాజ్యోతి):**
కురవి మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ హైస్కూల్లో 1983 -84 బ్యాచ్ పదవ తరగతి స్కూల్లో చదువుకున్న విద్యార్థులు శనివారం 32 సంవత్సరాలు విడిపోయి మళ్లీ అందరూ కలుసుకోవాలని ఉద్దేశంతో ఆత్మీయ సమ్మేళన నిర్వహించారు.ఆనాటి విద్యార్థి దశలో చేసిన అల్లర్లు బాధలను గుర్తుతెచ్చుకొని వారి స్నేహ సంబంధాలు ఒకరికొకరు యొక్క కార్యక్రమం ద్వారా చెప్పుకొని సంతోషాన్ని వ్యక్తం చేసుకున్నారు.మళ్లీఆ రోజులు గుర్తుకొచ్చినాయని మళ్లీ కలుసుకోవడం వారి ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి.కలిసిమెలిసిగా హైస్కూల్లో చదువుకోవడం మరుపురాని గుర్తులుగా ఆత్మీయ సమ్మేళన ఏర్పాటు చేసుకొని కలుసుకోవడం యనలేని ఆనందాన్ని ఇచ్చిందని"ప్రజాజ్యోతి ప్రతినిధి"తో చెప్పుకున్నారు.ఈ కార్యక్రమంలో దైద వెంకటేశ్వర్లు,మండలోజ్ మోహన్ రావు,మద్దికుంట్ల రంగారెడ్డి,రెడ్యాలశ్రీనివాస్,వేమిశెట్టిజగదీశ్వర్,కర్నాటిసోమేశ్వరావు,పిల్ల లమారి లక్ష్మీ,సువర్ణ,సులోచన,శేషమ్మ,నరసింహచారి,అరుణ,బొబ్బ వెంకన్న,కొనతం సత్యం,బత్తిని వెంకన్న,రెడ్యాల శ్రీనివాస్,పుట్ట రాజన్న పాల్గొన్నారు.



## పాకాలలో ఉత్సాహంగా ప్రారంభమైన వేసవి క్రీడా శిబిరం

**కొత్తగూడ ఏప్రిల్ 25 ప్రజాజ్యోతి:**
గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ (హైదరాబాద్) ఆదేశాల మేరకు, మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని పాకాల మోడల్ స్పోర్ట్స్ స్కూల్లో శనివారం వేసవి క్రీడా శిబిరం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి స్థానిక ఏటీడీఓ ముఖ్య అతిథిగా హాజరై, క్రీడా ప్రాంగణంలో శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు ఈ శిబిరం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ నెల 25 నుండి మే 9 వరకు15 రోజుల పాటు శిబిరం కొనసాగుతుంది.కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో, హ్యాండ్ బాల్, బాస్కెట్బాల్ మరియు అథ్లెటిక్స్ అంశాలలో నిష్ణాతులైన కోచ్‌లతో శిక్షణ ఇస్తారు.క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా, మానసిక ఉల్లాసానికి మరియు క్రమశిక్షణకు తోడ్పడతాయి. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.పాల్గొన్న ప్రముఖులుఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ ఓడి,సారయ్య, స్పోర్ట్స్ ఆఫీసర్ సి ఎచ్, కొమ్మాలు, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు దేవులాల్,పీఈటీలు ఈ, దేవేందర్,ఎం ప్రవీణ్, మరియు కోచ్ డి. ధనాజీ తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎం, మల్లు భట్టి విక్రమార్క, ను కలిసిన ఇల్లందు ఎమ్మెల్యే

**బయ్యారం,,ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి:**ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి కోసం శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ను ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా రహదారులు,మౌలిక వసతులు,అభివృద్ధి పనులు, పెండింగ్ బిల్లుల విడుదల,నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలపై డిప్యూటీ సీఎంకి వివరించారు.ముఖ్యంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులకు త్వరితగతిన నిధులు మంజూరు చేయాలని కోరారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సమస్యలను శ్రద్ధగా విని వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి, కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

**నర్సింహులపేట, ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి ):**
అంగన్వాడి కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే పడమటి గూడెం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాల్య విద్యను బలోపేతం చేసి చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని గ్రామ సర్పంచ్ ఉప్పలయ్య తెలిపారు. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని పడమటి గూడెం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద నాగారం సెక్టర్ సూపర్వైజర్ మిడతపల్లి శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రాథమిక బాల్య విద్య పూర్తి చేసిన చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతిలో ప్రవేశాల కోసం పంపిస్తున్నట్లు తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రుల సమక్షంలో నిర్వహించిన ఈ వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ శ్రీశైలం, అంగన్వాడి టీచర్స్ శోభ, యాక లక్ష్మి, అంగన్వాడి హెల్పర్స్, ఎస్.కె పుతిలి,ఎలేంద్ర, కారోబర్ దేవేందర్, ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు



## రాజ్య సభ సభ్యులు "వేం"కు అభిమానుల వెల్లువ

**వేం నరేందర్ రెడ్డి మరిన్నిపదవులు అధిరోహించాలి**

**నెల్లికుదురు, ఏప్రిల్ 25,(ప్రజా జ్యోతి) :**
నూతన నంగా రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన "సీఎం సలహాదారుల వేం. నరేందర్ రెడ్డి" ని అభిమాన నాయకులు వారి నివాసంలో నందు కలిసి శుభాకాంక్షలు తెలిపిన తమ అభిమా నము చాటుకున్నారు. శనివారం వేం నరేందర్ రెడ్డి స్వగృహంలోపూ లమాలలు శాలువాల తోలు ఘనంగా సన్మా నించారు.సన్మానించిన వారిలో నెల్లికుదురు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహబూ బాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదళ్ళ యాదవ రెడ్డి నెల్లికుదు రు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్ల పల్లి ప్రభాకర్ గౌడ్, మా జీ జడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు,మండల నాయకులు ఆకుతోట సతీష్,గ్రామ పార్టీ అధ్యక్షులు పిట్టల ముర ళి,అనిల్,ఇసంపల్లి వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ నేతలు మట్ట వెంక ట్ రెడ్డి,పెరుమాండ్ల జగన్,సతీష్,మధు గోవర్ధన్,ప్రవీణ్ లు శుభాకాంక్షలు తెలియ జేసినవారిలో ఉన్నారు.



## అక్రమంగా తరలి స్తున్న నల్ల బెల్లం,పటిక పట్టివేత

**-40 బస్తాల నల్లబెల్లం, 2 బస్తాల పటిక, 10 లీటర్ల గుడుంబా పట్టివేత**

**-నలుగురి వ్యక్తుల పై కేసు నమోదు, టిముగ్గురు వ్యక్తులు అరెస్ట్**

**-ఒక్కరు పరారీ-ఎస్సై చిర్ర రమేష్ బాబు**

**నెల్లికుదురు, ఏప్రిల్ 25,(ప్రజాజ్యోతి):**
అక్రమంగా తరలిస్తున్న నల్ల బెల్లం, పటికను నాటు సారాయిని పట్టుకున్న సంఘటన నెల్లికుదురు మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్సై చిర్ర రమేష్ బాబు తెల్పిన వివరాల ప్రకారం, అశోక్ లే లాండ్ ట్రాలీ, పాసెంజర్ ఆటో లో 2 లక్షల, 14 వేల రూపా యల విలువ గల 20 క్వింటాళ్ల నల్లబెల్లం, 100 కేజీల పటిక, 10 లీటర్ల నాటు సారాయి ని స్వాదినం చేసుకో వటం జరిగిందని, ఉదయం పెట్రోల్లింగ్ చేస్తుండగా పార్వతమ్మ గూడెం గ్రామ క్రాస్ రోడ్డు వద్దకు వెళ్ళేసరికి, అక్రమంగా నల్లబెల్లం, పటిక, నాటు సారాయి తరలిస్తున్న అశోక్ లే లాండ్ ట్రాలీ, పాసెంజర్ ఆటో తరసప డ్డాయని అట్టి రెండు వాహనా లను, అందులో ఉన్న వ్యక్తులను పట్టుకొని వివరాలు సేకరించగా తొర్రూర్ మండలం. లచ్చు తండాకు చెందిన జాటోత్ విశా ల్, టిక్యా తండాకు చెందిన జాటొత్ సునీ ల్, లచ్చు తండాకు చెందిన వాంకుడోత్ గణేష్, మహమ్మద్ అమీర్ గ్రామం. కామ్ తానా, బీదర్, కర్ణాటక అను వీరు నలుగురు కర్ణాటక రాష్ట్రం, బీదర్ నుండి నల్లబెల్లం, పటిక తెచ్చి, వాటితో గుడుంబా తయారు చేసి, వాటిని నెల్లికుదురు మండలం లోని చుట్టుప్రక్కల తండాలలో అమ్మడా నికి వెల్లుతుండగా, వారిని పట్టుకొని వారి పై కేసు నమోదు చేసి అశోక్ లే లాండ్ ట్రాలీ, ఒక్క పాసెంజర్ ఆటోను, అందులో ఉన్న 2,లక్షల విలువ గల 20 క్వింటాళ్ల నల్లబెల్లం, 10,వేల విలువ గల 100 కేజీల పటిక, 4వేల విలువ గల 10 లీటర్ల గుడుం బా స్వాదినం చేసుకొని కేసునమోదు చేయడం జరిగిందన్నారు.చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని హెచ్చరిం చారు.



# దళారీ వ్యవస్థ లేకుండా తూకాలలో మోసాలు ఉండవు

**-కురవి లో రెండు ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం**

**-సమ్మక్క సారక్క ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం సెంటర్**

**-దళారీ వ్యవస్థ లేకుండా తూకాలలో మోసాలు ఉండవు**

**-కొనుగోలు కేంద్రాలలో నీడ,వాటర్,ఓఆర్ఎస్ ప్యాకెట్స్ టాయిలెట్స్,తదితర సౌకర్యాలు ఏర్పాట్లు**

**-వర్షాలు గాని ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు తగు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలి**

**-కురవి మండల అధ్యక్షులు వీరభద్రం గౌడ్-మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సుధాకర్ నాయక్**

**-ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి**

**కురవి,ఏప్రిల్ 25,(ప్రజాజ్యోతి):** మోదుగులగూడెం,కొరవి కేంద్రాలలో సొసైటీ బ్యాంకు ఆధ్వర్యంలో వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను సెంటర్,మహిళా మండల సమైక్య ఆధ్వర్యంలో సమ్మక్క-సారక్క రెండు వరి ధాన్యపు కొనుగోలు కేంద్రలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం గౌడ్,ఏఎంసీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్,ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి ప్రారంభించిన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ రైతులకు సన్నాళ్లకు బోనస్,ధరణి స్థానంలో భూభారతి మొక్కజొన్నలను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయడానికి సెంటర్స్ ను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవడం, రైతు భరోసా పెంపు,వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను పంపిణీ చేయడం కార్యక్రమాలతో పాటు ఎలాంటి తరుగు లేకుండా రైతులకు ఇబ్బందులు కలగకుండా కలగకుండా ఖరీఫ్ రబీ సీజన్లలో కొనుగోలు చేస్తూ కేవలం రెండు మూడు రోజుల్లో వారి ఖాతాలలో నగదు జమ చేయించడం లో తెలంగాణ ప్రభుత్వం అగ్రస్థానంలో ఉన్నదని అన్నారు. రైతుల ధాన్యం దరితగతిన కాండాలు పూర్తిచేసి మిల్లులకు తరలించే విధంగా,సెంటర్లలో తాగునీరు నీడ సౌకర్యం కల్పించి ఎలాంటి ఇబ్బందులు



కలగకుండా నిర్వాహకులు చూసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరబాబు,ఏపిఎం దుర్గాప్రసాద్,బ్యాంకు ఎండి,ఏఇవో, జితేందర్,మహిళా మండల సమైక్య అధ్యక్షురాలు స్వరూప,మాజీ జడ్పిటిసి రాములు నాయక్,కురవి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బాదావత్ లక్ష్మీ రాజునాయక్,ఉప సర్పంచ్ ఎర్ర నాగేశ్వరరావు,మండల ప్రధాన కార్యదర్శి అవేరా మోహన్ రావు,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రజనీకాంత్,వార్డు మెంబర్లు నూతక్కి సాంబయ్య,దైద భద్రయ్య, నద్దునూరు మహేష్,రాగం వీరభద్రం, పాల్గొన్నారు.

# ఘనంగా పోషణ్ పక్వాడా కార్యక్రమం

**- అంగన్వాడి టీచర్ గుగులోత్ కవిత**

**మరిపెడ,ఏప్రిల్25(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని వెంకటియా తండ గ్రామ పరిధిలోని అంగన్వాడీ సెంటర్ 1 లో గుగులోతు కవిత ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామస్తుల్లో పోషకాహారంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరిగింది. అని అంగన్వాడి టీచర్ గుగులోతు కవిత మాట్లాడుతూ, ప్రభుత్వం ద్వారా సరఫరా అవుతున్న పౌష్టికాహారాన్ని గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్న పిల్లలు తప్పనిసరిగా ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని అంగన్వాడి టీచర్ గూగుల్ కవిత సూచించారు. ప్రభుత్వం నుండి వచ్చే పోషక పదార్థాలు అర్హులైన



వారందరికీ అందిస్తామని వారు మాట్లాడుతూ అన్నారు ఆరోగ్యం పట్ల విద్యార్థులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ వారు ప్రైవేటు బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామని వారు అన్నారు గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులు చేర్చాలని అంగన్వాడి పాఠశాలలో చేరిన విద్యార్థికి ప్రభుత్వం ఇచ్చే ప్రతి పథకాలు ఉపయోగించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి గుగులోతు కాంతమ్మ అమృ నాయక్ గ్రామ కార్యదర్శి శ్రావణ్ వీరితోపాటు గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు మరియు మహిళలు పాల్గొన్నారు.

# గిర్ని తండా అంగన్వాడి కేంద్రంలో ఘనంగా ఈసీసీ డే

**కేసముద్రం, ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి):** కేసముద్రం స్టేషన్ మున్సిపాలిటీ పరిధిలో గిర్ని తండా అంగన్వాడి కేంద్రంలో ఈసీసీ డే ఘనంగా అంగన్వాడీ టీచర్స్ రమాదేవి, కవిత, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు అంగన్వాడి సూపర్వైజర్ విజయ, జీపివోరాములు పాల్గొని మాట్లాడుతూ..మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలు ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ కార్యక్రమం పిల్లలకు ఎంతో ఉపయోగకరమైన కార్యక్రమం అంగన్వాడి సెంటర్ ద్వారా



లభించే పౌష్టికాహారం పిల్లలకు ఎంతో బలమైనదని ఆకుకూరలు పాలు, గుడ్లు, మాంసం కృతులు బాగా ఉంటాయని ప్రతిరోజు అంగన్వాడి సెంటర్ ద్వారా లభించే పౌష్టికాహారం తీసుకుంటే పిల్లలు దృఢంగా ఉంటారని, కొనియాడారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, కిషోర్ బాలికలు, గర్భిణీ స్త్రీలు బాలింతలు తండావాసులు, ఆయాలు వెంకటలక్ష్మి కవిత తదితరులు పాల్గొన్నారు.

# కాబోయే భార్యను కాటికి పంపిన వరుడు

**అనుమానం తో హత్య**



**మరిపెడ,ఏప్రిల్25(ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలో అనుమానం పెంచుకున్న ఓ యువకుడు తనకు కాబోయే భార్యను హత్య చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.ఈ ఘటనకు సంబంధించిన వివరాలను మరిపెడ సీఐ ఎల్. పవన్ కుమార్ శనివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు.పోలీసుల వివరాల ప్రకారం... మరిపెడ మండలం కొత్త తండాకు చెందిన అజ్మీర అరవింద్‌కు, ఇటుకలగడ్డ తండాకు చెందిన భూక్య సంగీత (20)తో వివాహం నిశ్చయమైంది.ఈ నెల 29న వీరి వివాహం జరగాల్సి ఉంది.అయితే ఇటీవల సంగీత ఇతరులతో చనువుగా మాట్లాడుతుందని భావించిన అరవింద్ అనుమానం పెంచుకున్నాడు.అనుమానం క్రమంగా పెరగడంతో ఆమెను హతమార్చాలని నిర్ణయించుకున్నాడు.ఈ క్రమంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న సంగీతను బయటకు రమ్మని పిలిచి, బైక్‌పై తండా సమీపంలోని ఓ బావి వద్దకు తీసుకెళ్లాడు.అక్కడ మాటల్లో పెట్టి అనూహ్యంగా బావిలోకి తోసేశాడు. ఆమె మరణించే వరకు అక్కడే ఉండి అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయాడు.సంగీత కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, కాల్ డేటా విశ్లేషణ ద్వారా అరవిందే నిందితుడిగా గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు.

# న్యూ డెమోక్రసీ పార్టీ నుండి కే అనంతరెడ్డి, ఎస్.కె మదార్, బానోత్ రామ్ సింగ్ ల బహిష్కరణ

**- రాష్ట్ర కార్యదర్శి అశోక్**

**మహబూబాబాద్ ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25:** సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక కీలక నిర్ణయం ప్రకటిస్తూ కె అనంతరెడ్డి, ఎస్.కె మదర్, బానోత్ రామ్ సింగ్‌లను పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు అన్ని బాధ్యతల నుండి పూర్తిగా బహిష్కరించినట్లు వెల్లడించారు. గత ఆరు నెలలుగా పార్టీ నిర్మాణాన్ని విచ్ఛిన్నం చేసే చర్యలకు పాల్పడుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు. ప్రకటనలో అశోక మాట్లాడుతూ, ఈ ముగ్గురు నాయకులు పార్టీ విధానాలను అమలు చేయకుండా ముఠా రాజకీయాలకు పాల్పడుతూ, పార్టీ పేరుతో చందాలు వసూలు చేయడం, స్వలాభాల కోసం కార్యకలాపాలు నిర్వహించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పార్టీ ప్రయోజనాల కంటే వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తూ పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. గత నెల ఖమ్మంలో ఈ ముగ్గురు పార్టీకి తెలియకుండా ముఠా సమావేశం నిర్వహించడం, బాధ్యులకు సమాచారం ఇవ్వకపోవడం వంటి చర్యలను రాష్ట్ర కమిటీ తీవ్రంగా పరిగణించిందని తెలిపారు. ఈ అంశంపై రాష్ట్ర కమిటీలో విస్తృతంగా చర్చించి వారి చర్యలు తప్పని తేల్చినా, వారు మార్పు చూపకుండా మళ్లీ ముఠా కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. పార్టీ నిర్ణయాలను ఇకపై ఈ ముగ్గురికి పార్టీతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేస్తూ ప్రజలు, వ్యాపారులు, కాంట్రాక్టర్లు, వివిధ సంస్థలు వీరికి ఎలాంటి సహకారం అందించవద్దని అశోక విజ్ఞప్తి చేశారు. పార్టీ పేరుతో చందాలు వసూలు చేయడం లేదా కార్యకలాపాలు నిర్వహించడం సరికాదని హెచ్చరించారు. పేద ప్రజల హక్కుల కోసం, భూమి విముక్తి కోసం పోరాడుతున్న విప్లవ పార్టీని కాపాడటానికి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రతిఘటన పోరాటాలను బలోపేతం చేయాల్సిన నాయకులే స్వలాభాల కోసం కమిషన్ల దందాలకు పాల్పడడం బాధాకరమని వ్యాఖ్యానించారు. ఈ బహిష్కరణ నిర్ణయం పార్టీ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. పార్టీ క్రమశిక్షణను కాపాడేందుకు కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**తొర్రూరు, ఏప్రిల్ 25 ( ప్రజా జ్యోతి ):**
ప్రజలు న్యాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తొరూర్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జ్ ధీరజ్ కుమార్ అన్నారు శనివారం మండలంలోని భోజ్యా తండాలో న్యాయ చట్టాలపై అవగాహన సదస్సు మరియు రహదారి భద్రత. చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ , ఎన్ డి పి ఎస్ యాక్ట్ , సైబర్ క్రైమ్ యాక్ట్ పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా తొర్రూరు జేసీజే కోర్టు న్యాయమూర్తి దామెర ధీరజ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ప్రాణ రక్షణ కోసం ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది కేవలం పోలీసుల కోసం కాదని, మీ ప్రాణాల రక్షణ కోసమని న్యాయమూర్తి సూచించారు.చట్టంపై అవగాహన కల్పిస్తు ప్రతి పౌరుడు ప్రాథమిక చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, వివాదాలకు దూరంగా ఉంటూ ప్రశాంతమైన జీవనం సాగించాలని కోరారు.రహదారి నిబంధనలు పాటిస్తూ మితిమీరిన వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటివి ప్రాణాంతకమని, ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని హెచ్చరించారు."ఒక చిన్న నిర్లక్ష్యం ఒక కుటుంబాన్ని రోడ్డున పడేస్తుంది. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాద సమయంలో తలకు తగిలే గాయాల నుండి ప్రాణాపాయం తప్పుతుందన్నారు ఆడపిల్లలకు 18 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత పెండ్లి చేయాలని సూచించారు అలాగే యువత గంజాయి జోలికి పోకూడ దని వారి జీవితం నాశనం చేసుకోవ ద్దని భవిష్యత్తును కాపాడుకోవాలనిన్యాయమూర్తి ధీరజ్ కుమార్ తెలిపినారు.ఈ కార్యక్రమంలో స్థానిక బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.వి రత్నం , అడ్వకేట్స్ జి.రామకృష్ణ , ఎం నాగరాజు ,ఎం అశోక్, ఎం సంతోష్ ,టి. గౌస్, రమేష్, సర్పంచ్ మౌనిక తొర్రూరు ఎస్సై శివరామ కృష్ణ కోర్టు సిబ్బంది మరియు తండా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మలేరియా అంతం మనతోనే

**దోమలు పుట్టకుండా...కుట్టకుండా చూసుకుందాం**

**ప్రపంచ మలేరియా దినోత్సవం**

**ఇంటి పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చేయాలి**

**డీఎంహెచ్వో డాక్టర్ రవి రాథోడ్**

**కురవి,ఏప్రిల్ 25,(ప్రజాజ్యోతి):**



కురవి మండల కేంద్రంలోని డబ్ల్యూహెచ్వో పిలుపు మేరకు 2030 సంవత్సరం నాటికి మలేరియా నిర్మూలనకు కలిసి పని చేద్దామని కార్యక్రమాన్ని పచ్చ జెండా ఊపి బస్టాండ్ నుండి గుడిసెంటర్ వరకు మండల ఆశా వర్కర్లు తో ప్రజలకు తెలియపరుస్తూ ర్యాలీ ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ...మలేరియా నిర్మలకు కలిసి పనిచేద్దామని దోమలు పుట్టకుండా...కుట్టకుండా చూసుకుందామని ప్రజలకు ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడారు. మలేరియా తరిమికొట్టడదాం ఇంటి పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా ఉంచుకుందామని మండల ప్రజలకు తెలిపారు. దోమలను అంతం చేయడంలో ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సారంగం,పిఓ.ఎంసిహెచ్ డాక్టర్ నాగేశ్వరరావు,కురవి డాక్టర్ వీరజిత, ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.


## చింతపల్లి గ్రామంలో శభాష్ అనిపించుకుంటున్న సర్పంచ్ వీరన్న

**-పొదలుగా అల్లుకున్న పిచ్చి మొక్కలను జెసిబి తో తొలగించడం**

**-రోడ్డు ప్రమాదాలు అరికట్టే విధంగా నా వంతు కృషి**

**-యూత్ యువకులే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు**

**కురవి,ఏప్రిల్ 25:(ప్రజాజ్యోతి):**
ఎన్ హెచ్ హైవే 365 జాతీయ రహదారి పై మూల మలుపులు దగ్గర రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని కురవి,సీరోల్ ఉమ్మిడి మండలం చింతపల్లి గ్రామం సూర్యాపేట టు మహబూబాద్ హైవే జాతీయ రహదారి ఇరుపక్కల ఉన్న ముండ్ల పొదలు పిచ్చి మొక్కలను జెసిబి యంత్రం సహాయంతో గ్రామ సర్పంచ్ దిరావాత్ వీరన్న ఎందను కూడా లెక్కచేయకుండా దగ్గరుండి టర్నింగ్ తీసుకునే వాహనదారులు ఎదురు వచ్చే వాహనం కనపడగా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా యూత్ యువకులు ప్రమాదాలకు గురవుతున్నారని పొదలుగా అల్లుకున్న పిచ్చి మొక్కలను జెసిబి తో తొలగించడం జరిగిందన్నారు..ఒక కుటుంబంలోని ఒక ప్రాణం పోతే ఆ కుటుంబం రోడ్డున పడుతుందని వాహనదారులు హైవే రోడ్డుపై నిదానంగా ఇంటికి చేరుకోవాలని సర్పంచ్ కోరారు.ఇంతటి చక్కటి రోడ్డు ప్రమాదాలను అరికట్టే విధంగా తాను చేస్తున్న కృషి



కిశభాష్‌సర్పంచ్‌పలుప్రశంసలు అందుకుంటున్నారు.మిమ్ములను చూసి నూతన సర్పంచులు ఆదర్శంగా తీసుకోవాలని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జామామసీదును తనిఖీ చేసిన అధికారులు

**తొర్రూరు, ఏప్రిల్ 25 ( ప్రజా జ్యోతి ):**
తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక జామా మస్జిద్ ను రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ అనిల్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ నజీముద్దీన్, మండల నాయబ్ తహసిల్దార్ నరసయ్య , మున్సిపల్ మేనేజర్ కట్ట స్వామి, ఎండి సలీంలు మస్జిద్ ను సందర్శించి తనిఖీ చేశారు మస్జిద్ కు సంబంధించిన 27 రూములను తనిఖీ చేసి షాప్ యజమానుల నుండి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అడిషనల్ రెవెన్యూ కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ చేసి మస్జిద్ అగ్రిమెంట్ ప్రకారం షాపుల లీజు వివరాలను సేకరించామని సర్వే చేసిన వివరాలను రెవెన్యూ కలెక్టర్ కు అందజేస్తామని తెలిపారు. అనంతరం మస్జిద్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎండి అలీమ్, అమీర్ లు మాట్లాడుతూ మస్జిద్ కమిటీ అగ్రిమెంట్ ప్రకారం 15 సంవత్సరాల అగ్రిమెంట్ కాలం పూర్తి అయిన షాపులను ఖాళీ చేయాలని కమిటీ తరపున నోటీసులు పంపించిన కమిటీకి సహకరించకుండా వ్యవహరిస్తున్నారని ఇదే



విషయాన్ని జిల్లా వక్ఫ్ అధికారులకు తెలియజేయడంతో సంబంధిత అధికారులు మస్జిద్ కు వచ్చి సర్వే చేయడం జరిగిందని తెలిపారు. కావున షాప్ యజమానులు ప్రభుత్వ అధికారులకు మస్జిద్ కమిటీకి సహకరించి మస్జిద్ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్ రవీందర్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి

**- ఏడిఇ శ్రీనివాస్ రావు**

**మరిపెడ,ఏప్రిల్25(ప్రజాజ్యోతి):**
ప్రజలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఏడిఇ శ్రీనివాస్ రావు అన్నారు.శనివారం ఆయన మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం నేతావత్ పర్మజాల తండా గ్రామ పంచాయతీ పరిధిలో విద్యుత్ సరఫరా మెరుగుపర్చేందుకు నేతావత్ పర్మజాల తండా,భజన తండాలలో ఏర్పాటు చేసిన రెండు అదనపు 25 కెవి ట్రాన్స్ ఫార్మర్లను సర్పంచ్ బానోత్ కొండయ్య,అధికారులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏడిఇ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. గృహ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యుత్ డిమాండ్ కూడా అధికమవుతోందన్నారు.పాత ట్రాన్స్‌ఫార్మర్లపై భారం పెరగడంతో లోవోల్టేజ్ సమస్యలు తలెత్తుతున్నాయని, వాటిని నివారించేందుకు కొత్త అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.లో వోల్టేజ్,విద్యుత్ అంతరాయాలు వంటి సమస్యలను తగ్గించేందుకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం,లైన్ల అప్‌గ్రేడేషన్ వంటి చర్యలు చేపడుతున్నట్లు



తెలిపారు.ముఖ్యంగా లో వోల్టేజ్ సమస్యలు ఎక్కువగా ఉన్న గ్రామాలను గుర్తించి విద్యుత్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదనపు ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటుతో నేతావత్ పర్మజాల తండా గ్రామ పంచాయతీలోని వినియోగదారులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు.లోవోల్టేజ్ కారణంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి విద్యుత్ శాఖను సంప్రదించి సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన సర్పంచ్ బానోత్ కొండయ్యకు జీపి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటుకు సహకరించిన ఏడిఇ,ఏఇ,లైన్ మెన్,సిబ్బందికి గ్రామపంచాయతీ తరపున సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్లంపేట ఏఈ రుబీనాబేగం,వార్డు సభ్యులు బానోతు బాల,బానోతు అమ్మి లక్ష్మ,బానోతు నాగు,నేతావత్ పద్మ వెంకటేష్,నేతావత్ కిష్ట,యూత్ నాయకులు బానోతు పరమేష్, బానోతుఅనిల్,బానోతు ప్రశాంత్,బానోతు మోతిలాల్,అంగన్వాడి టీచర్ బానోతు కవిత,ఆశ వర్కర్ సునీత, నీలికుర్తిసర్పంచ్‌తొట్టిగౌతం,గ్రామ పెద్దలు,అధికారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామ సీడ్స్ వారి మొక్కజొన్న క్షేత్రస్థాయి ప్రదర్శన

ప్రజాజ్యోతి పెద్దవంగర ఏప్రిల్ 25: అధిక దిగుబడులకు పెట్టింది పేరు శ్రీరామ సీడ్స్ వారి మొక్కజొన్న కెప్టెన్ అను విత్తవిన రకమును పెద్దవంగర గ్రామములో కోణం అశోక్ అను రైతు చేనులో శనివారం మొక్కజొన్న ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామ సీడ్స్ సేల్స్ ఆఫీసర్ చక్రపాణి , మాట్లాడుతూ శ్రీరామ సీడ్స్ కెప్టెన్ మంచి మొక్కజొన్న విత్తన రకం అధిక దిగుబడులను ఇస్తుంది అలాగే రోగ నిరోధక శక్తిని కలిగి ఉంటుంది అని రైతులకు వివరణ చేయడం జరిగింది. శ్రీరామ సీడ్స్ వారి కంపెనీలో మొక్కజొన్న మరియు పత్తి మరియు వడ్లు మరియు అనేక రకాలుగా విత్తనాలు లభిస్తాయని అంతేకాకుండా నాణ్యమైన గింజలతో రైతులకు అందుబాటులో ఉండే విధంగా కంపెనీ యాజమాన్యం అందిస్తుందని తెలిపారు.




రైతు అశోక్ మాట్లాడుతూ కెప్టెన్ మొక్క జొన్న ఒక్క ఎకరాకి నలభై క్వింటాళ్ల దిగుబడి వస్తుంది అని చెప్పుకొచ్చారు .ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ బొల్లు బీరన్న , శ్రీరామ సీడ్స్ యాజమాన్యం , చక్రపాణి, రాజు , ప్రణయ్ వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కను కలిసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

బయ్యారం,ఏప్రిల్ 25. ప్రజా జ్యోతి: రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఇల్లందు ఆర్ అండ్ బి రోడ్డు నుండి వెంకన్నగూడెం వరకు బీటీ రోడ్డు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రితో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల రాకపోకలకు ఈ రహదారి ఎంతో కీలకమని,ఈ రోడ్డు మంజూరు అయితే ఆ ప్రాంత అభివృద్ధికి ఊతం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మంత్రి సీతక్క వినతిని సానుకూలంగా పరిశీలించి అతి త్వరలోనే రోడ్డు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి, కొత్తపేట



సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్,మాజీ సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ గణనలో పాల్గొని, దేశ అభివృద్ధికి మీ వంతు సహకారం అందించండి

## తహసిల్దార్ జి. వివేక్

కేసముద్రం,ఏప్రిల్. 25(ప్రజాజ్యోతి): స్వీయ గణన అంటే, జనగణన సమయంలో మన కుటుంబ వివరాలను మనమే స్వయంగా నమోదు చేయడం. ప్రభుత్వ సిబ్బంది ఇంటికి వచ్చి అడగకముందే, మనం ఆన్లైన్లో వివరాలు నమోదు చేయవచ్చు. మన తెలంగాణ రాష్ట్రంలో రేపు అనగా **ఏప్రిల్ 26 నుండి మే 10** అర్ధరాత్రి వరకు ఆన్లైన్లో మీ సొంత వివరాలను నమోదు చేసుకోవచ్చని తహశీల్దార్ జి . వివేక్ అన్నారు. **ముఖ్యాంశాలు:**ప్రతి కుటుంబం తమ వివరాలను ఆన్లైన్లో స్వయంగా నమోదు చేయాలి.కుటుంబంలో ఒకరు బాధ్యత తీసుకుని అందరి వివరాలు నమోదు చేయాలి. పేరు, వయసు, లింగం, విద్య, ఉద్యోగం వంటి వివరాలు సరైనంగా ఇవ్వాలి. ఇలా మొత్తంగా 33 ప్రశ్నలతో సహా మొబైల్ నెంబర్ నీ




కూడా ఇవ్వాలి. **ఎలా చేయాలి:** జనగణన వెబ్సైట్/యాప్లో మొబైల్ నెంబర్ తో లాగిన్ అవ్వాలి. కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయాలి. వివరాలు సరిచూసుకుని సబ్మిట్ చేయాలి. తర్వాత సిబ్బంది వచ్చిధృవీకరణ చేస్తారు. **ప్రయోజనాలు:** 1.సమయం ఆదా అవుతుంది. 2.తప్పులు తగ్గుతాయి. 3.ఇంటి వద్ద నుండే సులభంగా పూర్తి చేయవచ్చు. **జాగ్రత్తలు:**తప్పులు లేకుండా నిజమైన సమాచారం ఇవ్వాలి.ఒకే కుటుంబానికి ఒకసారి మాత్రమే నమోదు చేయాలి.అవసరమైన పత్రాలు దగ్గర ఉంచుకోవాలి.స్వీయ గణనలో పాల్గొని, దేశ అభివృద్ధికి మీ వంతు సహకారం అందించండి.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ హద్దు సాదు స్వామి వారి జాతర వేడుకలు

## - స్వామి వారి మాలదరణ చేసిన భక్తులు

డోర్నకల్, ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి:- ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి స్వరూపుడు శ్రీ హద్దుసాద్ స్వామి జాతర వేడుకలు. డోర్నకల్ మండలం హున్యతండా గ్రామంలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ హద్దు సాదు స్వామి వారి జాతరలో భాగంగా ఆటపాటలతో, డిజె సప్పట్లతో మొదటిరోజు శ్రీ స్వామివారి కళ్యాణం, ద్వితీయ రోజు స్వామివారి భోగ్ బండారో, పారువేట ఉత్సవాలు నిర్వహించారు. 14 మంది భక్తులు 11 రోజుల్లో పాటు స్వామి మాలధారణ కఠినమైన బ్రహ్మచర్య, ఆధ్యాత్మిక నియమాలతో కూడిన ఒక పవిత్రమైన దీక్ష మాలధారణ చేశారు. శనివారం చివరి రోజు శ్రీ హద్దు సాద్



మాలదరణ స్వాములు ఇరుముడితో గ్రామంలోని ప్రధాని వీధిలలో ఊరేగింపు చేయడంతో గ్రామంలో ఆధ్యాత్మికత వాతావరణం నెలకుంది. ఈ సందర్భంగా హద్దు సాద్ మాలదరణ స్వాములు మాట్లాడుతూ... గ్రామంలో అందరూ ఆయురారోగ్యాలతో, పచ్చని పంట పైర్లతో, పశుసంపదతో శ్రీ హద్దు సాద్ మహారాజ్, శ్రీ మేరమ్మ అమ్మవారి ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలని కోరారు.

# నేటి నుంచే స్వీయ-గణన'ప్రారంభం

## పెద్దవంగర మండల తహసీల్దార్

ప్రజాజ్యోతి పెద్దవంగర, ఏప్రిల్ 25:భారతదేశ భవిష్యత్తును నిర్ణయించే ప్రతిష్టాత్మక "జనాభా గణన--2027" లో ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వీయ-గణన (ఎస్ఈ) విధానం ద్వారా ప్రతి పౌరుడు తన కుటుంబ వివరాలను గర్వంగా, స్వయంగా నమోదు చేసుకునే అద్భుత అవకాశం కల్పించబడిందని పెద్దవంగర తహసీల్దార్ మరియు



సెన్సెస్ చార్జ్ అధికారి పేర్కొన్నారు. గతంలో గణనకర్తలు ఇంటికి వచ్చేవరకు వేచి చూడాల్సి వచ్చేది, కానీ ఇప్పుడు అత్యాధునిక సాంకేతికతతో మీ స్మార్ట్ఫోన్ లేదా కంప్యూటర్ ద్వారా కేవలం కొన్ని నిమిషాల్లోనే మీ ఇంటి వివరాలను ప్రభుత్వ రికార్డుల్లో నమోదు చేయవచ్చు. ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు (కేవలం 15 రోజులు). వెబ్సైట్ సమయం: ఉదయం 6:00 నుండి రాత్రి 11:00 వరకు ఎప్పుడైనా.. ఎక్కడైనా.. మీ నివాసాన్ని డిజిటల్ మ్యాప్లో గుర్తించడం ద్వారా మీ ఇంటికి ఖచ్చితమైన గుర్తింపు లభిస్తుంది. నమోదు తర్వాత లభించే ఎస్ఈ ఐడి మీ వివరాలకు డిజిటల్ సాక్ష్యం. దేశాభివృద్ధికి, సంక్షేమ పథకాల రూపకల్పనకు జనాభా గణన అత్యంత కీలకం. పెద్దవంగర మండల ప్రజలందరూ విద్యావంతులుగా, బాధ్యతాయుత పౌరులుగా ఈ డిజిటల్ నమోదు ప్రక్రియలో పాల్గొని రికార్డు సృష్టించాలి. సాంకేతిక సహాయం కావాల్సిన వారు గణనకర్తల సేవలను వినియోగించుకోవచ్చు అని అన్నారు.

# బాలికలు హెచ్ పివి వ్యాక్సిన్ తీసుకోవాలి

## -డాక్టర్ విజయ్ కుమార్




బయ్యారం,,ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి: మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 15 సంవత్సరాల లోపు వయస్సు గల బాలికలు హెచ్ పి వి వ్యాక్సిన్ ను సద్వినియోగం చేసుకోవాలని . బాలికలకు (హెచ్ పి వి) వ్యాక్సిన్ ఇవ్వడం మొదలుపెట్టినట్లు డాక్టర్ విజయకుమార్ తెలిపారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ను నివారించడానికి 14 ఏళ్ల వయసుగల బాలికలకు హెచ్ పివి వ్యాక్సిన్ ను ప్రభుత్వం ఉచితంగా అందించి క్యాన్సర్ కు కారణం అయ్యే హెచ్పివి వైరస్ నుండి బాలికలకు ఈ వ్యాక్సిన్ రక్షణ కల్పిస్తుందన్నారు. ఈ వ్యాధిని నివారించడానికి హెచ్ పివి వ్యాక్సిన్ తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ వ్యాక్సిన్ ను 15 ఏళ్ల ఆడపిల్లలందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది,ఆశ వర్కర్స్,తదితరులు పాల్గొన్నారు.

# ఆటో అన్నదమ్ముల మధ్య అగాధం సృష్టిస్తే ఊరుకునేది లేదు

**రామచంద్రపురం:** రవాణా శాఖ అధికారులు, ప్రభుత్వ పెద్దలు ఆటో అన్నదమ్ముల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారు. అవి తాత్కాలికమే. మేమంతా పొట్ట చేత్తో పట్టుకొని రోజువారి కూలి మీద ఆధారపడి బతుకుతున్న ఆటో కన్నబిడ్డలం, అన్నదమ్ములం. పటాన్ చేరు నియోజకవర్గంలోని బిహెచ్ఇఎల్ ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఆటో యూనియన్ నాయకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆటో జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే దస్తగిరి (చోటు) మాట్లాడుతూ హైదరాబాదు ఆటోలు వేరని, జిల్లాల ఆటోలు వేరని హైదరాబాదుకు వేరే ఆటోలు రావద్దని విభేదాలు సృష్టిస్తున్న ప్రభుత్వంపై రవాణా శాఖ పెద్దలపై మండిపడ్డారు.